వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో

# ఏఎస్ఎన్ విద్యార్థినుల ప్రతిభ



విద్యార్థినులను అభినందిస్తున్న కరస్పాండెంట్ శివకుమార్

తెనాలి టౌన్, జనవరి 6 (ఆన్ లైన్) : జేఎన్‌టీయూ కాకినాడ పరిధిలో ఇంటర్ కళాశాలల వెయిట్‌లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్ పోటీలలో ఏఎస్ఎన్ ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనపర్చారు. ఈ నెల 3, 4వ తేదీలలో టెక్కలిలో జరిగిన పోటీలలో విద్యార్థినులు ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రంలోని గురునానక్‌దేవ్ యూనివర్సిటీలో జరిగే ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు కళాశాల విద్యార్థినులు జి సాయిరేవతి, టి సృజని ఎంపికయ్యారు. ఈ సందర్భంగా స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అన్నాబత్తుని శివకుమార్ విద్యార్థినులను అభినందించారు. అనంతరం శివకుమార్ మాట్లాడుతూ జేఎన్‌టీయూ యూనివర్సిటీకి తమ కళాశాల ద్వారా మెడల్ రావటం సంతోషదాయకమని అన్నారు.

# టెలీ మెడిసిన్ విధానం..

# లంక గ్రామాల ప్రజలకు ఉపయోగం

## ఎమ్మెల్యే ఆనందబాబు

జువ్వలపాలెం(కొల్లూరు), జనవరి 6 (ఆన్‌లైన్) : లంక గ్రామాల ప్రజలకు టెలీ మెడిసిన్ విధానం ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జువ్వలపాలెం గ్రామంలో పరివర్తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్లోకేర్ టెలీ మెడికల్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆనందబాబు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో వైద్యం ఎంతో ఖర్చుతో కూడుకుందని, పైగా లంక గ్రామాల ప్రజలు వైద్యం కోసం సుదూర తీరాలకు వెళ్లాల్సి వస్తోందని అన్నారు. టెలీ మెడిసిన్ కేంద్రం ఏర్పాటు ద్వారా కనీస రుసుముతో రోగులు ఇక్కడే వైద్య పరీక్షలు చేయించుకునే సౌకర్యం పొందవచ్చన్నారు. పరివర్తన ఫౌండేషన్ లంక గ్రామాల ప్రజల కోసం ఎన్నో సేవా కార్య క్రమాలు చేపట్టిందన్నారు. ప్రజల ఆరోగ్య శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని టెలీ వైద్య కేంద్రాన్ని ప్రారంభించటం అభినందనీయ విషయమన్నారు. మరో ముఖ్య అతిథి విజినిటీ గ్లోబల్ ఎల్ఎల్‌సీ ఛైర్మన్ అనురాగ్‌జైన్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు ఈ ప్రాంతంలోని మూడు గ్రామాల్లో టెలీ వైద్య సేవా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంచి ఆశయంతో ప్రారంభించిన ఈ వైద్య కేంద్రాలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రాశ్చాత్య దేశాల్లో ఈ విధానం ద్వారా ప్రజలు వైద్య సేవలు పొందుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మొదటి సారిగా టెలీ కాన్ఫరెన్స్ ద్వారా లంక గ్రామాల్లో రోగులకు వైద్య సేవలు అందించేందుకు పరివర్తన ఫౌండేషన్, విజినిటీ గ్లోబల్ సంస్థ ముందుకు రావటం ముదావహమన్నారు. తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా అనురాగ్‌జైన్, మండవ హర్షవర్ధన్‌లను పూలమాలలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే ఆనందబాబు టెలీ మెడికల్ విధానాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మాజీఎంపీపీ మైనేని మురళీకృష్ణ, మాజీసర్పంచ్ యార్లగడ్డ శ్రీనివాసరావు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



టెలీ మెడిసిన్ విధానం చికిత్సను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

చిత్రలేఖనం పోటీల్లో

# 'వంశీ'కి ప్రథమ స్థానం



ప్రథమ స్థానం పొందిన వంశీకి బహుమతి అందజేస్తున్న ఎండీవో, ఎంఈవో

కొల్లూరు, జనవరి 6 (ఆన్‌లైన్) : జిల్లా స్థాయి పోటీల్లో ప్రథమ స్థానం పొందిన బాలుడిని ఎండీవో ఎ సుధాకర్ శుక్రవారం అభినందించారు. స్థానిక బీఎస్ఎఫ్ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న వంశీ అనే బాలుడు జిల్లా స్థాయిలో జరిగిన చిత్రలేఖనం పోటీల్లో పాల్గొని ప్రథమ స్థానం సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంఈవో విష్ణుమొలకల రామ్మోహనరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 'పేదల ఇళ్లను కూల్చవద్దు'

ములకా శివసాంబిరెడ్డి



# ప్రజాభిమానాన్ని చూరగొన్న 'చినపూర్ణయ్య'

చిలువూరు(దుగ్గిరాల) జనవరి6 (ఆన్‌లైన్) : సేవాభావం, ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా తుదివరకూ జీవిం న్నారు. తుమ్మపూడి ఆర్‌సీఎం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తోమాసయ్య మాట్లాడుతూ చినపూర్ణయ్య

# దెబ్బతిన్న మొక్కజొన్న.. ఆందోళనలో రైతులు

